TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epapertelugujyothidaily. in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 119 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | మంగళవారం8 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM



# రణరంగం



అసెంబ్లీ వద్ద తోపులాట..తీవ్ర ఉద్రిక్తత

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య వాగ్వాదం

అక్కడే బైఠాయించి బీఆర్ఎస్ నిరసన..నినాదాలు

తోపులాటలో కిందపడిన నేతలు.. జగదీశ్‌రెడ్డికి అస్వస్థత

మహిళా నేతల ఆవేదన.. విలపించిన సునీతా లక్ష్మారెడ్డి

హరీశ్, కేటీఆర్ సహా నేతల అరెస్టు.. తెలంగాణ భవన్‌కు తరలింపు

బీఏసీ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన హరీశ్‌రావు

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డు కోవడం తోపులాటకు దారితీసింది. నేతలు కింద పడిపోవడం, అస్వస్థతకు గురికావడం, నిరసనలు, నినాదాలు, అదుపులోకి తీసుకోవడం వంటి ఘటనలకు దారి తీసింది. పోలీసుల తీరుపై బీఆర్ఎస్ మండిపడింది. సభలో అడుగు పెట్టక ముందే తమను అడ్డుకుని, తమ పార్టీ సభ్యులపై పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడిందని ఆరోపించింది. పోలీసులు తమపై అనుచితంగా ప్రవర్తించారని, మహిళా ఎమ్మెల్యేల గొంతు పిసికారని, చీరలు లాగారనే ఆరోపణలతో వివాదం మరింత ముదిరింది. ఇది శాసనసభా? కౌరవసభా? అని బీఆర్ఎస్ నిలదీసింది. మరోవైపు పోలీసులతో జరిగిన వాగ్వాదం సందర్భంగా శాసనసభ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అధికార పక్షం మండిపడింది. సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఈ మేరకు ప్రకటన చేశారు. సదరు సభ్యుడితో రాజీనామా చేయించి, ప్రతిపక్ష నేత బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ సభ్యులు కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే తమపై జరిగిన దాడికి సీఎం రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని, హోంమంత్రిగానూ వ్యవహరిస్తున్న ఆయనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశాన్ని ఆ పార్టీ బహిష్కరించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళు_న్న క్రమంలో చోటుచేసుకున్న ఘటనలు అధికార కాంగ్రెస్, విపక్ష -


## ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దు

- నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు
- అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- ఎమ్మెల్యేల విధులకు ఆటంకం కలిగించవద్దన్న హైకోర్టు
- అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై నివేదిక ఇవ్వాలని హోంశాఖకు నోటీసులు



హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దని హైకోర్టు పోలీసును ఆదేశించింది. అసెంబ్లీ నిబంధనలను ఎమ్మెల్యేలు ఉల్లంఘిస్తున్నట్లు స్పీకర్ భావిస్తే, సభాపతిగా ఆయన తగిన చర్యలు తీసుకుంటున్నారని హైకోర్టు పేర్కొంది. అసెంబ్లీలోకి వెళ్లే సమయంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేతో పాటు ఇతర ఎమ్మెల్యేలతో అనుచితంగా ప్రవర్తించిన పోలీసులెవరో గుర్తించి వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని హైకోర్టు ఆదేశించింది. హోంశాఖ జీపీకి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 21వ తేదీకి వాయిదా వేసింది.



కీలక ప్రతిపాదనలకు

## రక్షణ శాఖ పచ్చజెండా

- రూ.1.10 లక్షల కోట్లతో ఆయుధాలు, సైనిక పరికరాల కొనుగోళ్లు
- రూ. 1.10 లక్షల కోట్ల విలువైన ఆయుధ సంపత్తి కొనుగోళ్ల ప్రతిపాదనలకు ఆమోదముద్ర
- ఎయిర్ రూట్ సర్వైలెన్స్ రాడార్ల స్థానంలో ఈ అత్యాధునిక ఆరుద్ర రాడార్లు
- అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ల కొనుగోలుకు డీఏసీ ఆమోదం

# చర్చకు మేం సిద్ధం

- అసభ్యకర భాషను వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలి
- ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదన్న ముఖ్యమంత్రి
- ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదని ఆవేదన
- కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



హైదరాబాద్

స్వతంత్ర భారతంలో సభాపతికి ఇలాంటి అవమానం గతంలో ఎప్పుడూ జరగలేదని, ఇలాంటి భాష వాడిన సభ్యుడిని డిస్మిస్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్? ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండించే అంశంపై సభలో చర్చ జరిగింది. తాను అన్ని సభలను చూశానని, కానీ ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదన్నారు. ఇలాంటి వాటిని క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అసభ్యకర భాషను వాడిన సభ్యుడి చేత కేసీఆర్ రాజీనామా చేయించాలని సీఎం డిమాండ్ చేశారు. వాయిదా అనంతరం శాసనసభ ప్రారంభమైన తరువాత స్పీకర్‌కు

## తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర

- ఎస్ఐఆర్‌ను ఆయుధంగా చేసుకుని బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ నోరెత్తడం లేదని వ్యాఖ్య
- సీపీఎం నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణసభలో సీఎం



ప్రైవేటు రంగానికి

## ప్రోత్సాహం

- ఇస్రో ఒక్కటే అది చేయలేదు
- కచ్చితంగా ప్రైవేటు భాగస్వామ్యం అవసరం
- భారత అంతరిక్ష రంగాన్ని విస్తరించడంలో పరిశ్రమల పాత్ర పెరగాలి
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ కీలక వ్యాఖ్యలు


## ప్రభుత్వం 'అంకెల గారడీ'తో బిజీగా ఉంది

- ద్రవ్యోల్బణం పండుగల ఆనందాన్ని దెబ్బతీస్తోంది : కాంగ్రెస్
- మోదీ ప్రభుత్వం ప్రతి వారం ద్రవ్యోల్బణంతో ప్రజల జేబులు కొడుతోందని జైరాం రమేశ్ ఫైర్



# ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

- నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురణ
- రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపునకు ఈసీ నిర్ణయం
- క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు అక్టోబర్ 7 వరకు పొడిగింపు
- నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురణ



హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ విజ్ఞప్తితో గడువు పొడిగించింది. దీంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం అక్టోబర్ 7 వరకు అవకాశం ఉంటుంది. నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లు, అధికారులకు ఇదో పెద్ద ఉపసమనంగా భావించాలి. మొదటి నుంచి గందరగోళంగానే : తెలంగాణలో ఓటర్ల జాబితా-

# తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధ్వర యంలో మట్టి వినాయక విగ్రహాల తయారీ





మరియు నిమజ్జ ణంపై అవగాహన కార్యక్రమం పిసిబి సనతానగర్ వద్ద
తెలుగు జ్యోతి సెప్టెంబర్ 7 సనత్ నగర్ :

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాల తయారీ మరియు నిమజ్జనంపై అవగాహన కల్పించే వర్క్షాప్ను సెప్టెంబర్ 7న టిజి పిసిబి ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు పాఠశాలలకు చెందిన 108 మంది విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ వర్క్షాప్ను టిజిపి సిబి మెంబర్ సెక్రటరీ శ్రీ జి. రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు. మట్టి విగ్రహాలు నీటిలో సహజంగా కరిగిపోవడం వల్ల నీటి వనరుల కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత పదార్థాలను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. అలాగే విగ్రహాల సురక్షితమైన మరియు పర్యావరణహిత నిమజ్జనాన్ని నిర్దేశించిన నీటి వనరులు, చెరువులు, సరస్సుల్లోనే నిర్వహించాలని సూచించారు. వర్క్షాప్లో పాల్గొన్న విద్యార్థులు తమకు అందించిన అవగాహనను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు తెలియజేసి, మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలని మెంబర్ సెక్రటరీ కోరారు. చిన్నారుల ద్వారా పర్యావరణహిత వినాయక చవితి సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లడం ద్వారా ప్రజల్లో మరింత అవగాహన కల్పించవచ్చని తెలిపారు. పర్యావరణహిత వినాయక విగ్రహాల వినియోగం మరియు బాధ్యతాయుతమైన నిమజ్జనంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు టిజి పిసిబిఆధ్వర్యంలో ఆటోల ద్వారా ప్రచారం, పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతోంది. సెప్టెంబర్ 8, 2026 నుంచి క్యాంప్రాంతంలోని 19 పాఠశాలల్లో, అందులో 10 ప్రభుత్వ పాఠశాలలు కూడా ఉన్నాయి, మట్టి వినాయక విగ్రహాల తయారీపై వర్క్షాప్లు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో సుమారు 115 నుంచి 120 మంది విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉంది. విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీపై ప్రాయోగిక శిక్షణ ఇవ్వడంతో పాటు పర్యావరణహిత వినాయక చవితి నిర్వహణపై అవగాహన కల్పించను న్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యావరణహిత వినాయక చవితి ప్రచార కార్యక్రమంలో భాగంగా టిజి పిసిబిఆధ్వర్యంలో ఇప్పటివరకు 3.26 లక్షలకు పైగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పిసిబినోడల్ అధికారుల ద్వారా జిల్లా కలెక్టరేట్లు, దేవాలయాలు మరియు ఇతర గుర్తించిన ప్రాంతాల్లో ఈ విగ్రహాలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. వర్క్షాప్లో పాల్గొన్న విద్యార్థులకు పాల్గొన్న ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీ బి. రఘు, జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీ కృపానంద్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీమతి శకుంతల, ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ డా. జె. సుమతి, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ తదితర టిజి పిసిబిఅధికారులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 7, 2026
సీనియర్ సోషల్ సైంటిస్ట్ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సనత్నగర్, హైదరాబాద్

## ఘనంగా రామచంద్రపురం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాల వేడుకలు

రామచంద్రపురం సెప్టెంబర్ 7
తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్



రామచంద్రపురంలో శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలకు గోల్డ్మన్ కొండా విజయ్ కుమారుతో పాటు పలువురు ముఖ్య అతిథులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులు హాజరై వేడుకలను విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఆలయ నిర్వాహకులు వేణు ముదిరాజ్ పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. బోనాల వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## 1000 రోజులు గడిచినా.. 420 హామీల సంగతేంటి?




కాంగ్రెస్ హామీల అమలుపై బీఆర్ఎస్ నిలదీత.. అమీన్పూర్ డీసీకి వినతిపత్రం
అమీన్పూర్: సెప్టెంబర్ 7 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను 1000 రోజుల పాలన పూర్తయినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టిన కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్ కలిసి అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ను కలిసి వినతిపత్రం అందజేశారు.రైతుభరోసా, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, రైతు కూలీలకు భరోసా, మహిళలకు మహాలక్ష్మి పథకం, నిరుద్యోగులకు ఉద్యోగాలు--భృతి, విద్యార్థులకు విద్యాభరోసా, పెన్షన్ల పెంపు, ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం, బీసీ--ఎస్సీ--ఎస్టీ--మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, నవనీత జగదీష్, కవితా శ్రీనివాస్ రెడ్డి, మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, మాజీ యూనుస్, సీనియర్ నాయకులు దాసు యాదవ్, చంద్రశేఖర్, రాజు, చౌటకూరి మహిపాల్ రెడ్డి, లింగం గౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లదుస్తులు వేసుకోవడమే నేరమా..?

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా జాతీయ రహదారిపై నిరసన
పటాన్చెరు: సెప్టెంబర్ 7 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్




ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కూడా అడ్డుకుంటారా..? నల్లదుస్తులతో అసెంబ్లీకి వెళ్లడమే నేరమా..? అంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ పటాన్చెరు నియోజకవర్గ కేంద్రంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు.
పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసనలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ఆధ్వర్యంలో అమీన్పూర్ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత సిగ్గుచేటని నాయకులు మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా నల్లదుస్తులు ధరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరవడం కూడా తప్పేనా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజలన్నీ గమనిస్తున్నారు.. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారు అంటూ బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడం సరికాదని, ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

## ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి బాధ్యతల స్వీకరణ



ప్రజాభవన్లో ఘనంగా కార్యక్రమం.. హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు
తెలుగు జ్యోతి సెప్టెంబర్ 7 ప్రజా భవన్:



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షురాలిగా గద్వాల విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్లోని ప్రజాభవన్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గద్వాల విజయలక్ష్మికి అభినందనలు తెలిపేందుకు పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజాభవన్కు తరలివచ్చారు. కార్యక్రమం సందడిగా జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విజయలక్ష్మికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన ప్రణాళికల రూపకల్పనలో ప్లానింగ్ కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆమెకు కొత్త బాధ్యతలు లభించడంపై అభిమానులు, అనుచరులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# వారవారం పూలవారం కార్యక్రమం నికి 75 వారాలు . అన్నదానం చేసిన నిర్వాహకులు.




ఘనంగా రజతోత్సవం హాజరైన జూబ్లీహిల్స్ ఎమ్మార్పీఎస్ కో-ఇంఛార్జ్ దూరపల్లి సురేష్ మాదిగ మహనీయ చౌరస్తాలో 75వ వారం "వార వారం పూలహారం" కార్యక్రమం -- అన్నదానంతో సందడిగా వేడుకలు హైదరాబాద్ మహనీయ చౌరస్తాలోని రోడ్ నంబర్ 3, రోడ్ నంబర్ 5 వద్ద నిర్వహిస్తున్న "వార వారం పూలహారం" కార్యక్రమం 75వ వారానికి చేరుకోవడంతో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 75వ వారం ప్రత్యేకతను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజలు, మహనీయుల అభిమానులు హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మార్పీఎస్ కో-ఛార్జ్ దూరపల్లి సురేష్ మాదిగ హాజరై మహనీయులకు నివాళులు అర్పించారు. 75వ వారం రజతోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు విశేషంగా సహకరిస్తున్న ఖైరతాబాద్కు చెందిన వినయ్ భయ్యా, మాజీ కార్పొరేటర్ బాబా నాయక్, భారతి మేడం, ఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష్ణ, ఇంద్రపల్లి రవి, బోడబండకు చెందిన పోస్ట్మెన్ రాములన్న తదితరులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బాలాజీ గోస్వామి, ఉదయ్నగర్, జూబ్లీహిల్స్కు చెందిన గోవర్ధన్, ప్రవీణ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు బళ్ళు నాయక్ కూడా కార్యక్రమానికి హాజరై తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మేధావులు వరప్రసాద్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ సంపత్ అన్న తదితరులు పాల్గొని మహనీయుల సేవలను స్మరించుకున్నారు. మహనీయులు చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, హక్కుల సాధన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. 75 వారాలుగా నిరంతరంగా కొనసాగుతున్న "వార వారం పూలహారం" కార్యక్రమం మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, యువతలో సామాజిక చైతన్యం పెంపొందిం చేందుకు దోహదపడుతోందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి వారం మహనీయులను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహనీయుల ఆశయాలే మనకు మార్గదర్శకం.. సామాజిక న్యాయమే మన లక్ష్యం అనే సందేశంతో కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు. జై భీమ్.. జై జీవన్!

# కాంగ్రెస్ 1000 రోజుల పాలన అట్టర్ ఫ్లాప్

**బిఆర్ఎస్ నాయకులు దర్శ బాలకృష్ణ ఆగ్రహం....**
**ఎన్నికల హామీలు విస్మరించి దౌర్జన్యాలకు పాల్పడుతున్న ప్రభుత్వంపై మధిర నియోజకవర్గంలో తీవ్ర నిరసన....**

చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 07 తెలుగు జ్యోతి ప్రతినిధి;

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు (1000 రోజులు) గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం, చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు దర్శ బాలకృష్ణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోసం ఎన్నికల ముందు 6 గ్యారెంటీలు, 420 అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం, నేడు ప్రజా పాలనను పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు.

**సంక్షేమం శూన్యం..ప్రజాధనం వృథా**

పాలనపై శ్రద్ధ చూపాల్సిన మంత్రులు, అధికార యంత్రాంగం ప్రజల సమస్యలను పక్కనపెట్టి హెలికాప్టర్లలో తిరగడం, స్వప్రయోజనాలు నెరవేర్చుకోవడంలో మునిగిపోయారని ఆయన ఆరోపించారు.?రైతు బంధు, రైతు బీమా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు 500 లకే గ్యాస్ రాయితీవంటి పథకాలు నేడు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదని,ప్రజలకు ఎలాంటి సరైన సౌకర్యాలు కల్పించలేక ఈ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని అన్నారు.శాసనసభ్యులపై దాడి నిందార్హం -- బహిరంగ క్షమాపణ చెప్పాలిఅసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు వచ్చిన ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం అనాగరిక చర్య అని దుయ్యబట్టారు.తమ ముఖ్య నాయకులు హరీష్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లపై చేయి చేసుకోవడం, సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి ని తోసివేయడం, మహిళా శాసనసభ్యురాలి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం (చీర లాగడం) వంటి ఘటనలను యావత్ తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. ప్రశ్నించే గొంతులను నొక్కేసే ప్రయత్నం చేస్తున్న ఈ చేతగాని ప్రభుత్వం వెంటనే బిఆర్ఎస్ నాయకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆపము ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల బిఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.



## మధిర బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడిగా కళ్యాణ్ కనకపూడి నియామకం...

మధిర సెప్టెంబర్ 07 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;



బహుజన సమాజ్ పార్టీ మధిర అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా బోనకల్ మండలం, గార్లపాడు గ్రామానికి చెందిన కళ్యాణ్ కనకపూడి నియమితులయ్యారు. సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బుర్ర ఉపేందర్ సాహు ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, ఉత్తర్వులు ఈ రోజు నుంచే అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఖమ్మం జిల్లా కమిటీకి, జిల్లా అధ్యక్షుడు బుర్ర ఉపేందర్ సాహుకి కళ్యాణ్ కనకపూడి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం -- కళ్యాణ్...**

మధిర నియోజకవర్గంలో బిఎస్పీ పార్టీని బహుజన భావజాలంతో బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తానని, త్వరలోనే అన్ని మండల కమిటీలను పునర్వ్యవస్థీకరించి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కళ్యాణ్ హామీ ఇచ్చారు.ఈ నియామక కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుర్ర ఉపేందర్ సాహుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, మధిర అసెంబ్లీ ఇన్చార్జ్ ఒ జిల్లా కార్యదర్శి దారెల్లి రమేష్, బోనకల్ మండల అధ్యక్షుడు బంక వీరభద్రం తదితర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారు సేన్ సమాజ్ ప్రథమ జాతీయ సమావేశం ఘనంగా జరిగింది

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 7 హైదరాబాద్:

రాజస్థానీ మారు సేన్ సమాజ్ ఆధ్వర్యంలో మారు సేన్ సమాజ్ ప్రథమ జాతీయ సమావేశం ఆదివారం హైదరాబాద్--సికింద్రాబాద్‌లోని బేగంపేట హరియాణా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి మారు సేన్ సమాజానికి చెందిన సభ్యులు, ప్రతినిధులు, ఆహ్వానిత ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు."ఏకతా హి శక్తి హై.. మారు సేన్ సమాజ్ హీ హమారీ పహచాన్ హై" అనే నినాదంతో నిర్వహించిన ఈ అధివేశనంలో సమాజ ఐక్యత, విద్య, ఆర్థిక అభివృద్ధి, సంస్కారం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాల్సిన అవసరాన్ని పలువురు ప్రతినిధులు ఈ సందర్భంగా వివరించారు.





**వారసత్వాన్ని భావితరాలకు అందించాలి**

మారు సేన్ సమాజ్ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా యువత తమ మూలాలను, చరిత్రను తెలుసుకుని సమాజ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. "మన మూలాలతో అనుసంధానం అవుదాం.. మన చరిత్రను తెలుసుకుందాం.. మన సంప్రదాయాలను పరిరక్షిద్దాం.. నూతన తరాన్ని మన వారసత్వంతో అనుసంధానం చేద్దాం" అనే సందేశాన్ని అధివేశనం ద్వారా అందించారు.ఈ సందర్భంగా సమాజంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు, ప్రముఖులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ సమాజ విద్యా, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. సమాజ సభ్యుల మధ్య పరస్పర సహకారం, ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. హైదరాబాద్--సికింద్రాబాద్ తెలంగాణ రాజస్థానీ మారు సేన్ సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ అధివేశనం విజయవంతం కావడంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరై సహకరించిన సమాజ బంధువులు, ప్రముఖులు, ప్రతినిధులు, కుటుంబ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## చేగూర్‌లో ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్ ఆధ్వర్యంలో





**నూతన డ్రైనేజీ ప్రారంభం గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం**

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 7 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామం 4వ వార్డులో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ముదిరాజ్ ప్రారంభించారు. ఉపసర్పంచ్ ఆవుల మంద శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ మంకాల శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై డ్రైనేజీని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ మంకాల శ్రీశైలం తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు మాన్క సురేష్ యాదవ్, మంచంపల్లి భాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీను గౌడ్, పబ్బె ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, డైరెక్టర్లు పబ్బె శ్రీశైలం, అన్నారం నర్సింహ, మాజీ డైరెక్టర్ మర్రెడ్డి, పబ్బె సుధాకర్, మంగలి నరేష్, మంగలి మహేష్, మంగలి శ్రీను, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ది ట్రిమ్ హబ్ 16వ బ్రాంచ్ ఘనంగా ప్రారంభం

## బిఐటీ ఉద్యోగం నుంచి వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన దీప్తి మల్లిపెద్ది

హైదరాబాద్ సెప్టెంబర్ 07 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్‌లో ప్రముఖ బ్యూటీ, యూనిసెక్స్ సలోన్ బ్రాండ్ ది ట్రిమ్ హబ్ తన విస్తరణలో భాగంగా మరో కొత్త బ్రాంచ్‌ను ప్రారంభించింది. ది ట్రిమ్ హబ్ 16వ బ్రాంచ్‌ను దీప్తి మల్లిపెద్ది ఘనంగా ప్రారంభించారు.
ఐటీ రంగంలో ఉద్యోగం చేస్తూ వచ్చిన దీప్తి మల్లిపెద్ది, సొంతంగా వ్యాపార రంగంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాలనే ఆలోచనతో ది ట్రిమ్ హబ్ ఫ్రాంచైజీని తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ది ట్రిమ్ హబ్ గురించి తెలుసుకున్న ఆమె, సంస్థ ప్రతినిధులను సంప్రదించి, వారి సేవలు, నిర్వహణ విధానం, నాణ్యత, అందుబాటులో ఉన్న వనరుల గురించి పూర్తిగా తెలుసుకున్న అనంతరం ఈ ఫ్రాంచైజీని ప్రారంభించినట్లు తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఈ బ్రాంచ్‌లో అనుభవజ్ఞులైన బ్యూటీషియన్లు, నైపుణ్యం కలిగిన యూనిసెక్స్ స్టైలిస్టులు వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నారు. మహిళలు, పురుషులకు అవసరమైన వివిధ రకాల బ్యూటీ, గ్రూమింగ్, హెయిర్ మరియు యూనిసెక్స్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ప్రీమియం స్థాయి సేవలను అందుబాటు ధరల్లోనే అందించడం ది ట్రిమ్ హబ్ ప్రత్యేకతగా నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన సేవలు, అనుభవజ్ఞులైన సిబ్బంది, అధునాతన సేవా విధానాలతో ప్రతి కస్టమర్‌కు మెరుగైన అనుభూతిని అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యూటీషియన్ మనసా, యూనిసెక్స్ స్టైలిస్ట్ అమీర్ తమ సేవల ద్వారా కస్టమర్లకు ఉత్తమ అనుభూతిని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రారంభోత్సవ సందర్భంగా అన్ని సేవలపై 20 శాతం ప్రత్యేక ఆఫర్ అందిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని





పురుషులు, మహిళలు ది ట్రిమ్ హబ్‌ను సందర్శించి ప్రీమియం సేవలను ప్రత్యేక ధరల్లో పొందాలని వారు కోరారు.ఒది ట్రిమ్ హబ్‌పై కస్టమర్లకు ఉన్న నమ్మకమే తమ విజయానికి ప్రధాన కారణమని, ప్రజల విశ్వాసంతోనే సంస్థ వరుసగా కొత్త బ్రాంచ్‌లను ప్రారంభిస్తూ విస్తరిస్తోందని నిర్వాహకులు తెలిపారు. నాణ్యత, విశ్వసనీయత, ఉత్తమ సేవలకు ప్రాధాన్యత ఇస్తూ మరింత విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించిన దీప్తి మల్లిపెద్ది, ది ట్రిమ్ హబ్ ద్వారా వినియోగదారులకు నాణ్యమైన బ్యూటీ మరియు యూనిసెక్స్ సేవలను అందించేందుకు సిద్ధమయ్యారు.

## ప్రజాస్వామ్యానికి తాతా మధు వ్యాఖ్యలు పాతర వేసేలా ఉన్నాయి: కాంగ్రెస్ నాయకుడు బొబ్బిళ్ళపాటి బాబురావు ధ్వజం....

మధిర సెప్టెంబర్ 07 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;



అసెంబ్లీ ఆవరణలో బిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) నేత తాతా మధు చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని, ఆయన వ్యాఖ్యలు బిఆర్ఎస్ పార్టీ పెత్తం దారీ, బూర్జువా మనస్తత్వానికి అద్దం పడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొబ్బిళ్ళపాటి బాబురావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు,శాసనసభలో కాంగ్రెస్ నాయకుడిగా ఉన్న దళిత నేత భట్టి విక్రమార్క ప్రశ్నించే విధానాన్ని జీర్ణించుకోలేక, ఎమ్మెల్యేలను సంతలో పశువులలా కొనుగోలు చేసి ఆయన ప్రతిపక్ష (సీఎల్పీ) హోదాను తుంగలో తొక్కిన చరిత్ర వారిదని గుర్తుచేశారు.ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీ ఆవరణలో ఒక దళిత స్పీకర్ హోదాను అవమానించేలా, అసభ్యకర పదజాలంతో తాతా మధు మాట్లాడటం రాచరికపు దొరతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు.? కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలోని ప్రతిపక్ష బిఆర్ఎస్ సిద్ధాంత పరంగా ఒకటేనని విమర్శించారు.ఉత్తరాఖండ్‌లో మల్లికార్జున ఖర్గే పాల్గొన్న వేదికను శుద్ధి చేసినట్లే, బిఆర్ఎస్ నేత తాతా మధు వ్యాఖ్యలు కూడా వారి పెత్తందారీ పోకడలను సూచిస్తున్నాయని పేర్కొన్నారు.తాతా మధు చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటివని, తక్షణమే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని మరియు ఆయనపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాబురావు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి

**ప్రజావాణిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్**

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 7 (తెలుగు జ్యోతి):





కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. నందిగామ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలను ప్రకటించి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ, వెయ్యి రోజులు పూర్తవుతున్నా అనేక హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు.

**మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందించడంతో పాటు తులం బంగారం, స్కూటీ అందిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు పూర్తి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.

**రైతులకు అండగా నిలవాలి**

రైతులందరికీ ప్రతి పంటకు రైతు భరోసా అందించాలని, ఎరువుల కొరత లేకుండా చూడాలని కోరారు. పంటలకు బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందించడంతో పాటు రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు**

ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వాలి**

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.విద్యార్థులకు విద్యా భరోసా కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు పెంచుతామని ప్రకటించిన రూ.4 వేల పింఛన్‌ను అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

**అన్ని వర్గాలకు ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయాలి**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, విద్యార్థులు, యువత, రైతులు తదితర వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లలోని హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేవలం ప్రచారానికే పరిమితం చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందించాలని కోరారు.

**గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి**

గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని, వెంటనే పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని కోరారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదని, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సమస్యలను చెప్పుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. ప్రజలపై కేసులు పెట్టకుండా వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీల ప్రకారం అర్హత కలిగిన ప్రతి కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ప్రయోజనాలు అందే వరకు బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి, చేగూర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ మామిళ్ల విఠల్, బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు గోవిందు, అశోక్, నాయకులు కొమ్ము వెంకటయ్య, బండి రాజు, ఎర్రగారి స్వామి, మెక్కొండ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధం హిల్స్‌లో కూల్చివేతలు..

## అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం




అమీన్‌పూర్: సెప్టెంబర్ 7 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

శ్రీధం హిల్స్‌లో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన మేడం ఆదేశాల మేరకు, ఏసీపీ ప్రసాద్ ఆధ్వర్యంలో కూల్చివేతల ప్రక్రియ కొనసాగింది. అమీన్‌పూర్ సీఎంసీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలపై అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నట్లు ఏసీపీ ప్రసాద్ స్పష్టం చేశారు.

**అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు**

అమీన్‌పూర్ సీఎంసీ పరిధిలో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా, అదనపు ఫ్లోర్లు నిర్మించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఏసీపీ ప్రసాద్ స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ చేపట్టే అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.కూల్చివేతల కార్యక్రమానికి సీఎంసీ సిబ్బంది వినయ్ సహకరించారు. అమీన్‌పూర్ సీఎంసీ పరిధిలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఫ్లోర్లు లేదా ఇతర అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.




# సంగారెడ్డిలో బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకో ధర్నా.

**అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిర్బంధానికి నిరసనగా పట్నం మాణిక్యం మరియు బిఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకో ధర్నా.**

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 7 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల ను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడాన్ని, ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను నిర్బంధానికి నిరసనగా పట్నం మాణిక్యం మరియు బి ఆర్ ఎస్ శ్రేణులు సంగారెడ్డిలో న్యూ బస్టాండ్ వద్ద రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం దిష్టిబొమ్మ దానానికి ప్రార్థించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరగడంతో పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ ను మరియు పలువురు బిఆర్ఎస్ నాయకులను, ప్రజా ప్రతినిధులను, మాజీ ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కాసాలా బుచ్చిరెడ్డి సి డి సి



మాజీ చైర్మన్, డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఏం విటల్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెదగొల్ల ఆంజనేయులు, సంగారెడ్డి పట్టణ యువత అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, కొండాపూర్ మండలం ప్రధాన కార్యదర్శి, పి గోవర్ధన్ రెడ్డి, సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్లు,



మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు కసిని శ్రీకాంత్, సర్పంచులు, మాజీ సర్పంచులు, సంగారెడ్డి పట్టణ, మరియు మండల నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు: మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు...

**అణచివేత చర్యలకు భయపడేది లేదు; పోరాటం మరిన్ని రూపాల్లో ఉధృతం...**

**బోనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో....**

బోనకల్ సెప్టెంబర్ 07 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

బోనకల్ ప్రజా సమస్యలను శాసనసభ, శాసనమండలి వేదికగా ప్రస్తావించేందుకు వెళ్తున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మార్గమధ్యలోనే అక్రమంగా అరెస్టు చేయించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టు వంటిదని ఖమ్మం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ అక్రమ అరెస్టులు, ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ సోమవారం బోనకల్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన భారీ రాస్తారోకో నిర్వహించారు.

**అసెంబ్లీలో మాట్లాడే హక్కును కాలరాస్తున్నారు**

ఈ సందర్భంగా రాస్తారోకోలో లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు చట్టసభల్లో ప్రజా సమస్యలపై గొంతు విప్పే రాజ్యాంగబద్ధమైన హక్కు ఉందని స్పష్టం చేశారు.అటువంటి హక్కులను హరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిపక్షాల గొంతును అరెస్టులు,బంధనాలతో అణచివేయవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే అది వారి భ్రమ మాత్రమేనని,నిర్బంధాలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలు ఏమయ్యాయి అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని కమల్‌రాజు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. రైతు భరోసా, రైతుభీమా నిలిపివేతపై నిలదీశారు. యువతకు ప్రకటించిన ఉద్యోగాలు, పేదలకు ఇళ్ల హామీ, మహిళలకు ఇచ్చిన మహాలక్ష్మి హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు.పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి అరెస్టుల రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.?పోరాటాన్ని ఆపేది లేదు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించడం సహజమని, కానీ ప్రశ్నించే గొంతులను నొక్కడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా,ఎంతమందిని అరెస్టు చేసినా ప్రజాక్షేత్రంలో పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు.ఈ భారీ నిరసన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, బోనకల్ ఉపసర్పంచ్ బానోత్ కొండ, సర్పంచ్ బానోత్ జ్యోతి, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పార ప్రసాద్, మాజీ రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్, గుండపనేని సుధాకర్‌రావు, బంధం నాగేశ్వరరావు, ఎస్సీ విభాగం నాయకులు గద్దల వెంకటేశ్వర్లు, కనకయ్య, కంచర్ల అచ్చయ్యలతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# నారాయణ పాఠశాల కేపీ జోన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువులదే కీలక పాత్ర: డైరెక్టర్ రామ**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 07 (తెలుగు జ్యోతి) :

నారాయణ పాఠశాల కేపీ జోన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేపీ జోన్ పరిధిలోని వివిధ శాఖలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ రామ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం విశిష్టతను వివరించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం తో పాటు, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిం చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను పొందుతారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సమాజానికి ఉత్తమ పౌరులను అందించవచ్చని ఆమె అన్నారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప ప్రధాన నిర్వాహకులు గోపాల్ రెడ్డి, కేపీ జోన్ సహాయ ప్రధాన నిర్వాహకులు వేణుగోపాల్తో పాటు కేపీ జోన్ పరిధిలోని వివిధ శాఖల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని నృత్య ప్రదర్శనలతో సందడి చేశారు. తమ ప్రతిభను చాటుతూ చేసిన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీంతో వేడుకల ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది. కేపీ జోన్ పరిధిలోని ఈ.వి.ఎన్. శాఖ ఉపాధ్యాయుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంది. ఉపాధ్యాయులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఆత్మీయంగా వేడుకల్లో పాల్గొనడంతో




కార్యక్రమం ఉల్లాసభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# నాగులవంచ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయుడి చిలిపి చేష్టలపై విద్యార్థుల ఆగ్రహం: రోడ్డుపై బైఠాయించి తీవ్ర నిరసన!....

చింతకాని సెప్టెంబర్ 07 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

నాగులవంచ కళాశాల ఉపాధ్యాయుడి అనుచిత ప్రవర్తనను నిరసిస్తూ నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. ఉపాధ్యాయుడి పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలంటూ నాగులవంచ ప్రధాన సెంటర్ రోడ్డుపై కూర్చొని ధర్నాకు దిగారు. విద్యార్థుల నిరసనతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయి, కిలోమీటర్ల మేర తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

**రోడ్డుపైనే ధర్నా:**

ఉపాధ్యాయుడి ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులు, విద్యార్థినులు కలిసి రోడ్డుపై బైఠాయిం చారు.సదరు లెక్చరర్‌పై తక్షణమే విచారణ జరిపి డిస్మిస్ చేయాలని, విద్యాశాఖ అధికారుల నుంచి లిఖితపూర్వక హామీ వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకూర్చున్నారు.ప్రధాన రహదారిపై ధర్నా కారణంగా గంటల తరబడి వాహనాలు నిలిచిపోయి



ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**అధికారుల స్పందన వారం రోజుల్లో కొత్త అధ్యాపకుడు:..**

ఈ ఘటనపై విద్యాశాఖ/కళాశాల ఉన్నతాధికారి




స్పందిస్తూ... ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు లెక్చరర్‌కు ఇప్పటికే షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు.?రేపు (మంగళవారం) స్వయంగా కళాశాలకు వచ్చి క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరుపుతామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, విద్యార్థుల చదువుకు భంగం కలగకుండా వారం రోజుల్లోపు అక్కడ కొత్త అధ్యాపకుడిని నియమిస్తామని స్పష్టం చేయడంతో ఆందోళన కాస్త సర్దుమనిగింది.

# 420 అడుగుల 'బాకీ కార్డు'తో బీఆర్ఎస్ భారీ నిరసన

**22ఏ జాబితాలో ఆస్తుల చేర్పుపై ఆగ్రహం.. ప్రజా భూముల విక్రయంపై ప్రభుత్వాన్ని నిలదీత**
**కేపీహెచ్‌బీలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 07 (తెలుగు జ్యోతి) :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కేపీహెచ్‌బీ డివిజన్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, బాలాజీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.
కేపీహెచ్‌బీ టెంపుల్ బస్‌స్టాప్ నుంచి మూడో ఫేజ్‌లోని జయశంకర్ విగ్రహం వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 420 అడుగుల పొడవైన 'బాకీ కార్డు'ను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జయశంకర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.

**22ఏ జాబితాపై తీవ్ర ఆగ్రహం**

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేపీహెచ్‌బీ డివిజన్‌లోని వసంత్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల ఆస్తులను 22ఏ జాబితాలో చేర్చి యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎన్నో



ఏళ్లుగా ప్రజలు అనుభవిస్తున్న ఆస్తులపై అనిశ్చితి నెలకొనడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన భూములను కోట్లాది రూపాయలకు విక్రయించడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలకు కేటాయిం చాల్సిన భూములను కాపాడాల్సిన ప్రభుత్వం వాటిని విక్రయించడం సరికాదని విమర్శించారు. హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఇచ్చిన హామీల అమలుకు బదులుగా ఇప్పటికే అమల్లో ఉన్న సంక్షేమ కార్యక్రమాలకు కూడా ఆటంకాలు కల్పించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని, ఆర్థిక ఇబ్బందులతో సామాన్య ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు బీఆర్ఎస్ ప్రజల



తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. "ప్రజల ఆస్తుల పరిరక్షణ, ప్రజా భూముల రక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది" అని నాయకులు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ సమన్వయకర్త రెడ్డి సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు కృష్ణారెడ్డి, ప్రభాకర్‌గౌడ్, వెంకటేష్, రాజేష్‌రాయ్, సీనియర్ నాయకులు శ్యామల రాజు, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, కే. పవన్‌కుమార్, హరినాథ్, సురేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శివారెడ్డి, కంచరపల్లి నాగరాజు, సుభాష్‌గౌడ్, రమణ, రాంబాబునాయుడు, కచిన్ టైలర్, వలవల నాయుడు, శ్రీనివాసరెడ్డి, తులసిరెడ్డి, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, రావెల్ షా, మోజేష్, దినేష్, రవిసింగ్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకులు అనిత, శ్రీపాద, అరుణశెట్టి, లక్ష్మీరాజ్యం, ధనలక్ష్మి, హేమ, సుబ్బలక్ష్మి, లక్ష్మి, ఉష, లలిత, స్వప్న, సావిత్రి, ప్రేమలత తదితరులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా గద్వాల విజయలక్ష్మి బాధ్యతలు

**మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆకుల నరేందర్ ముదిరాజ్**

బాలానగర్, సెప్టెంబర్ 07 (తెలుగు జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా మాజీ హైదరాబాద్ మేయర్, తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి సోమవారం ప్రగతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం గద్వాల విజయలక్ష్మిని మేడ్చల్ జిల్లా మత్స్యకారుల కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్‌గా విజయలక్ష్మికి కీలక బాధ్యతలు దక్కడం సంతోషకరమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సమగ్ర ప్రణాళిక రూపకల్పనలో ఆమె తన అనుభవాన్ని ఉపయోగించి మరింత



సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో ఇప్పటికే మేయర్‌గా, మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా సేవలందించిన విజయలక్ష్మికి తాజాగా మరో కీలక బాధ్యత లభించడం పట్ల ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# వెయ్యి రోజుల సీఎం రేవంత్ రెడ్డి పాల విఫల పాలనపై ప్రజావాణిలో బిఆర్ఎస్ నాయకుల వినతి పత్రం.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 7 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

1000, రోజుల సీఎం రేవంత్ రెడ్డి విఫల పాలనకు నిరసనగా, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచనల మేరకు బిఆర్ఎస్ నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలు అందజేశారు. అదేవిధంగా, నాలుగు మండలాల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమాల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన, ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు.





ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సి డి సి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాల చైర్మన్, నరహరి రెడ్డి, బి ఆర్ ఎస్ యువ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, మందుల వరలక్ష్మి రాష్ట్ర నాయకురాలు, పి మనోహర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు, ఏం విట్టల్ కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పి అంజనేయులు, సదాశివపేట పట్టణ పార్టీ అధ్యక్షులు చీలమల్లన్న, నాయకులు పి గోవర్ధన్ రెడ్డి, కసిని శ్రీకాంత్, శ్రావణ్ రెడ్డి, రుక్మొద్దీన్, అమరేందర్ రెడ్డి, రవీందర్, చింతల సాయన్న, బాలు యాదవ్, శ్రీ రామా గౌడ్, సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్‌ఓటీ సిబ్బందిగా నటించి దోపిడీ..

**ఇద్దరి అరెస్ట్**
**ముగ్గురిలో ఇద్దరిని పట్టుకున్న పటాన్‌చెరు పోలీసులు..**
**మరో నిందితుడి కోసం గాలింపు**

పటాన్‌చెరు, సెప్టెంబర్ 7: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

పోలీసు ప్రత్యేక దర్యాప్తు విభాగం సిబ్బందిగా నటించి ఇంట్లోకి చొరబడి మహిళను బెదిరించి, దాడి చేసి నగదుతో పాటు బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు బదిలీ చేసుకున్న ఘటనలో ముగ్గురు నిందితుల్లో ఇద్దరిని పటాన్‌చెరు పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతని కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి.
పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముత్తంగి గ్రామం సనా వెంచర్‌లో సెప్టెంబర్ 2న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ముగ్గురు వ్యక్తులు పోలీసు ప్రత్యేక దర్యాప్తు విభాగం (ఎస్‌ఓటీ) సిబ్బందిగా తప్పుడు గుర్తింపు చూపిస్తూ ఓ ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న మహిళను బెదిరించి దాడి చేసి, ఇంట్లోని అల్మారాను పగులగొట్టి రూ.70 వేల నగదును దోచుకున్నారు.
అంతటితో ఆగకుండా బాధితురాలి మొబైల్ ఫోన్‌ను ఉపయోగించి యూకో బ్యాంకు ఖాతా నుంచి రూ.24,500, ఫెడరల్ బ్యాంకు ఖాతా నుంచి రూ.13,000 నగదును తమకు బదిలీ చేసుకున్నారు. దీంతో మొత్తం రూ.1,07,500 మేరకు నగదు దోపిడీ, బ్యాంకు లావాదేవీల ద్వారా అపహరించినట్లు పోలీసులు గుర్తించారు.గుర్తింపు కార్డులు అడిగిన మహిళపై దాడి తాము పటాన్‌చెరు ఎస్‌ఓటీ సిబ్బందిమని చెప్పి ఇంట్లోకి ప్రవేశించిన నిందితులు.. తమ గుర్తింపు కార్డులు చూపించాలని కోరిన బాధితురాలిని బెదిరించారు. అనంతరం ఆమె తల, మెడపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఇంట్లోని అల్మారాను పగులగొట్టి నగదు తీసుకున్న అనంతరం, ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించి అక్కడి నుంచి పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**లింగంపల్లిలో ఇద్దరి అరెస్ట్**

ఘటనపై పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల దర్యాప్తు, సేకరించిన ఆధారాల ఆధారంగా మొదటి నిందితుడు కొమటి విజయ్‌కుమార్, మూడో నిందితుడు కెరెల్లి యాదిరెడ్డిని సెప్టెంబర్ 6న లింగంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులను న్యాయస్థానం ముందు రిమాండ్ నిమిత్తం హాజరుపరుస్తున్నారు. ఈ కేసులో రెండో నిందితుడు మణిగండ్ల విజయ్‌కుమార్ అలియాస్ చిన్నా పరారీలో ఉన్నాడు. అతడిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు.
దోచుకున్న నగదుతో పాటు బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన నగదు లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ఎవరైనా తమను పోలీసులు లేదా పోలీసు ప్రత్యేక దర్యాప్తు విభాగం సిబ్బందిగా పరిచయం చేసుకుంటే వారి గుర్తింపును తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని పటాన్‌చెరు పోలీసులు ప్రజలకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆసుపత్రిలో పేషెంట్లకు ఇబ్బందులు

**కరీంనగర్ :** పేషంట్ విజ్ఞప్తి మేరకు మాతా శిశు ఆసుపత్రిని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ (ఆర్ సిసిఐ) తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాదం అజంత పటేల్, జిల్లా మహిళా సెక్రెటరీ మండల రాజమణి సందర్శించి పేషెంట్ల సమస్యలను పరిశీలించారు. ఆసుపత్రి ఫార్మసీలో మందులు అందుబాటులో లేక బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని, ల్యాబ్ పరీక్షల రిపోర్టుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని పేషెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. రిపోర్టులు వచ్చే సమయానికి వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ ఆర్ సిసిఐ ప్రతినిధులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాల్సిన బాధ్యత ఆసుపత్రి యాజమాన్యంపై ఉందన్నారు. మందులు ఫార్మసీలో అందుబాటులో ఉంచడంతో పాటు, ల్యాబ్ రిపోర్టులు సకాలంలో అందేలా, వైద్యులు నిర్ణీత సమయాల్లో పేషెంట్లకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కోరారు.

# స్పీకర్‌కు ఎమ్మెల్సీ మధు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్సీ తాతా మధు, కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు.అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల రంగు టీ షర్టు, వాటిపై అసభ్యకరంగా రాసి ఉండటం వల్లలో పోలీసులు

# పెట్రోల్ పోసుకొని కారులో వ్యక్తి ఆత్మహత్య.. సజీవ దహనం

**ఆర్థిక ఇబ్బందులు.. కుటుంబ కలహాలు.. ఆరోగ్య సమస్యలు..**
**కారులో కాలిపోయిన వ్యక్తి!**
**బోరంపేటలో విషాదం.. మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న దుండిగల్ పోలీసులు**

తెలుగు జ్యోతి న్యూస్ బౌరంపేట్, సెప్టెంబర్ 7:

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోరంపేటలో ఆదివారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. రుద్ర కన్స్ట్రక్షన్స్ సమీపంలోని ఓపెన్ ఏరియాలో ఓ కారు మంటల్లో కాలిపోతున్నట్లు సమాచారం అందడంతో దుండిగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా, ఓ కారు మంటల్లో కాలిపోతుండగా అందులో ఒక వ్యక్తి మృతదేహం కాలిన స్థితిలో కనిపించింది. మృతుడిని లికార్తీక్ (40)లిగా గుర్తించారు. ఆయన తండ్రి పేరు రాధాకృష్ణ. కార్తీక్



బోరంపేటలోని ప్రణీత్ ప్రణవ్ విలాస్లో నివాసం ఉంటూ లాండ్రీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కార్తీక్ భార్య గత రెండున్నర సంవత్సరాలుగా ఆయనకు దూరంగా ఉంటున్నట్లు తెలిసింది. దీంతో పాటు ఆయన కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం.

ఈ పరిస్థితుల నేపథ్యంలో కార్తీక్ ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చనే కోణంలో పోలీసులు ప్రాథమికంగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే మృతికి గల ఖచ్చితమైన కారణాలు దర్యాప్తు పూర్తయిన తర్వాతే వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

# వెయ్యి రోజుల సీఎం రేవంత్ రెడ్డి పాల విఫల పాలనపై ప్రజావాణిలో బిఆర్ఎస్ నాయకుల వినతి పత్రం.







తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 7 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

1000, రోజుల సీఎం రేవంత్ రెడ్డి విపల పాలనకు నిరసనగా, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచనల మేరకు బిఆర్ఎస్ నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలు అందజేశారు. అదేవిధంగా, నాలుగు మండలాల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమాల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన, ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సి డి సి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాల చైర్మన్, నరహరి రెడ్డి, బి ఆర్ ఎస్ యువ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్, డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు, డాక్టర్ శ్రీహరి జిల్లా నాయకులు, మందుల వరలక్ష్మి రాష్ట్ర నాయకురాలు, పి మనోహర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు, ఏం విట్టల్ కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు, సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పి అంజనేయులు, సదాశివపేట పట్టణ పార్టీ అధ్యక్షులు చీలమల్లన్న, నాయకులు పి గోవర్ధన్ రెడ్డి, కసిని శ్రీకాంత్, శ్రావణ్ రెడ్డి, రుక్ముద్దీన్, అమరేందర్ రెడ్డి, రవీందర్, చింతల సాయన్న, బాలు యాదవ్, శ్రీ రామా గౌడ్, సంగారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై 20 ఫిర్యాదులు







**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సంతోష్‌రెడ్డి**
**అనుమతులు లేని నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

తెలుగుజ్యోతి, మియాపూర్ సెప్టెంబర్ 7:

మియాపూర్ మక్త మహబూబ్‌పేట్ పరిధిలోని సర్వే నంబర్ 44లో అనుమతులు లేకుండా కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్న అక్రమ నిర్మాణాలపై సోమవారం ప్రజావాణిలో సీ.ఎం.సీ కమిషనర్‌కు 20 ఫిర్యాదులు చేసినట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తౌట్‌రెడ్డి సంతోష్‌రెడ్డి తెలిపారు. అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా మియాపూర్ సర్కిల్-48 డిప్యూటీ కమిషనర్ జి. శ్రీనివాస్ ప్రజల ఫిర్యాదులపై స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సీ.ఎం.సీ అధికారులు సీజ్ చేసిన కొన్ని భవనాల్లో సీజింగ్ బోర్డులు తొలగించి తిరిగి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని సంతోష్‌రెడ్డి ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని, దీనివల్ల బిల్డర్లు ఎలాంటి భయం లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని అన్నారు. అధికారులపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలి అని ఆయన కోరారు. సీజ్ చేసిన భవనాల్లో తిరిగి నిర్మాణాలు చేపడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజావాణిలో చేసిన ఫిర్యాదులను బుట్టదాఖలు చేయకుండా సీ.ఎం.సీ ఉన్నతాధికారులు, శేరిలింగంపల్లి జోనల్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. అక్రమ నిర్మాణాలపై విజిలెన్స్ విభాగం, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విచారణ చేపట్టాలని సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు.




## అక్రమ వసూళ్లపై జీడిమెట్ల పోలీసుల కొరడా.. ఇద్దరు ట్రాన్స్‌జెండర్లపై కేసు!



**సెలూన్ యజమానిని బెదిరించి డబ్బుల వసూళ్ల యత్నం.. ఇద్దరు ట్రాన్స్‌జెండర్లపై కేసు**
**ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులతో జీడిమెట్ల పోలీసుల సమావేశం.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరిక**

తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల, సెప్టెంబర్ 7

సెలూన్ ప్రారంభోత్సవం సందర్భంగా డబ్బులు డిమాండ్ చేసి, ఇవ్వకపోతే తమ కమ్యూనిటీ సభ్యులతో వచ్చి ఇబ్బందులు సృష్టిస్తామని బెదిరించిన ఇద్దరు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఎక్స్‌టార్షన్ కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులరామారంలోని బాలాజీ లేఅవుట్‌లో కొత్తగా ప్రారంభించిన ఓ సెలూన్ షాప్‌కు ఇద్దరు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు వెళ్లారు. షాప్ ప్రారంభోత్సవం సందర్భంగా సెలూన్ యజమానిని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. యజమాని డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో, తమ కమ్యూనిటీ సభ్యులతో కలిసి తిరిగి వచ్చి షాప్ వద్ద న్యూసెన్స్ సృష్టిస్తామని, తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఆదివారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి, ఎటువంటి బలవంతపు వసూళ్లు, బెదిరింపులు, న్యూసెన్స్ లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని స్పష్టంగా సూచించారు. గ్రూప్ ఎంట్రీ కార్యక్రమాలు, షాపుల ప్రారంభోత్సవాలు, గృహప్రవేశాలు, పండుగలు, ఇతర బహిరంగ లేదా వ్యక్తిగత కార్యక్రమాల సందర్భంగా ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదని హెచ్చరించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చట్టాన్ని గౌరవిస్తూ, సమాజంలో సక్రమంగా ప్రవర్తించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ కె. రవి కుమార్ హెచ్చరించారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో అభివృద్ధి పనులపై సమీక్ష




**పెండింగ్ పనులను వేగవంతం చేయాలి: జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 7:

శేరిలింగంపల్లి జోన్ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పౌర సేవలు, రాబోయే వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇంజినీరింగ్, అర్బన్ బయోడైవర్సిటీ (యూబీడీ), శానిటేషన్ తదితర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ జోన్ పరిధిలో కొనసాగుతున్న అన్ని ఇంజినీరింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. నగర సుందరీకరణలో భాగంగా యూబీడీ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్లాంటేషన్, పార్కుల నిర్వహణ పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. పార్కుల పరిశుభ్రత, పచ్చదనం, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని జోన్ వ్యాప్తంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే చెరువుల వద్ద లైటింగ్, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచాలని నారాయణ అమిత్ అధికారులకు సూచించారు.

## తుడుందెబ్బ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..

### జాతీయ రహదారిపై రాస్తారోకో

**ములుగు :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలకేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం భారీ ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఏటూరునాగారం బస్టాండ్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఐటీడీఏ ఎదురుగా జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసులకు విద్యా, ఉద్యోగాల్లో తీవ్ర జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగాలు కల్పించాలని, ఏజెన్సీ డీఎల్సీ ద్వారా ఏజెన్సీ సర్టిఫికెట్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏటూరునాగారం ఐటీడిఏ పీవో కి అందజేశారు. 1976 నుండి 50 ఏళ్లుగా రాజ్యాంగ సవరణ లేకుండా ఎస్టీ జాబితాలోకి వచ్చి లంబాడీలు రిజర్వేషన్లు పొందుతున్నారని, వారిని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఇందుకోసం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి జలాలను సిద్దిపేట, సిరిసిల్ల, మహబూబ్ నగర్ తదితర జిల్లాలకు తరలిస్తున్నారని, స్థానిక ఏజెన్సీ మండలాలకు చుక్క నీరు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఐటీడీఏ ద్వారానే పరిపాలన కొనసాగించాలని, లేనియెడల లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గిరిజనులు, తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల ప్రజా పాలన.. తెలంగాణ ప్రగతికి కొత్త దిశ!

**సంక్షేమం నుంచి ప్రపంచస్థాయి అభివృద్ధి వైపు రాష్ట్రం**
**డీసీసీ కార్యదర్శి కె. వినయ్ ముదిరాజ్**

బాలానగర్, సెప్టెంబర్ 07 (తెలుగు జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో తెలంగాణను సంక్షేమం, సామాజిక న్యాయం, వ్యవసాయం, విద్య, వైద్యం, ఉద్యోగాలు, పెట్టుబడులు, మౌలిక వసతులు, సాంకేతిక అభివృద్ధి రంగాల్లో ముందుకు తీసుకెళ్తోందని మేడ్చల్ జిల్లా డీసీసీ కార్యదర్శి కె. వినయ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ భవిష్యత్తుకు బలమైన పునాది పడుతోందని ఆయన తెలిపారు.

**రైతు సంక్షేమానికి పెద్దపీట**

రైతు కుటుంబాలకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా భారీగా పెట్టుబడి సాయం, సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని వినయ్ ముదిరాజ్ తెలిపారు. వ్యవసాయం, రైతు సంక్షేమానికి సుమారు రూ.1.68 లక్షల కోట్లను కేటాయించడంతో పాటు 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు.

**మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది ప్రయాణాలు జరిగాయని, మహిళా కుటుంబాలకు ఉచిత విద్యుత్, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు భారీగా బ్యాంకు రుణాలు అందించి వారిని ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

**పేదలకు ఆహార భద్రత.. సామాజిక భరోసా**

కొత్తగా 15 లక్షలకు పైగా రేషన్ కార్డులు మంజూరు చేయడం, కోట్లాది మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార భద్రత కల్పించడం, రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందించడం వంటి చర్యలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు. కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి సామాజిక భద్రతను మరింత బలోపేతం చేశామని తెలిపారు.

**ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని, అర్హులైన కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష బహుళ అంతస్తుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించడం ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

సామాజిక న్యాయానికి చారిత్రాత్మక నిర్ణయాలు

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల, సామాజిక-ఆర్థిక సర్వే నిర్వహించడం, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం నిర్ణయం తీసుకోవడం వంటి చర్యలు సామాజిక న్యాయానికి కొత్త దిశ చూపుతున్నాయని వినయ్ ముదిరాజ్ పేర్కొన్నారు. కార్మికుల కనీస వేతనాల సవరణతో లక్షలాది మంది కార్మికులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు.

**విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో యువ భారత్ సమగ్ర గురుకుల పాఠశాలల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక పూర్వ విద్య, విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. భారీ ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి విద్యార్థులకు మెరుగైన విద్య అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన**

వెయ్యి రోజుల పాలనలో 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టామని, గ్రూప్-1 నుంచి ఉపాధ్యాయ నియామకాల వరకు కీలక నియామక ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. పోలీస్ శాఖలోనూ కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించేందుకు పారిశ్రామిక శిక్షణ సంస్థలు, పాలిటెక్నిక్ కళాశాలలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

**నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు**

ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం, కొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, వైద్య కళాశాలల నిర్మాణం, ఉస్మానియా ఆసుపత్రి ఆధునీకరణ వంటి చర్యలు రాష్ట్ర వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాది మందికి ఆర్థిక సహాయం అందించామని చెప్పారు.

**ప్రజల ఆరోగ్యం.. భద్రతకు ప్రాధాన్యం**

ఆహార కల్తీపై కఠిన చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు, విద్యాసంస్థల్లో భద్రతా కమిటీల ఏర్పాటు, మహిళలు--పిల్లల భద్రతకు ప్రత్యేక పోలీసింగ్, రహదారి భద్రత కోసం ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

**ప్రజల గడప వద్దకే పాలన**

ప్రజా ఫిర్యాదులను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని విస్తరించామని, గ్రామ సభలు, వార్డు సభల ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఆన్‌లైన్ ప్రజావాణి వేదిక, ఫిర్యాదుల పరిష్కారాన్ని పర్యవేక్షించే ప్రత్యేక వ్యవస్థ అందుబాటులోకి రానుందని చెప్పారు.

**డిజిటల్ తెలంగాణ దిశగా అడుగులు**

భూ భారతి, భూ ధార్, కృత్రిమ మేధ ఆధారిత భూ మిత్ర వంటి సేవలతో భూ పరిపాలనలో పారదర్శకత తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలక్ట్రానిక్ కార్యాలయ విధానాన్ని విస్తరించడం, వాట్సాప్ ద్వారా వందలాది ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా డిజిటల్ పాలనకు తెలంగాణ కొత్త మార్గం చూపుతోందన్నారు.

**ప్రపంచస్థాయి మౌలిక వసతుల నిర్మాణం**

ప్రాంతీయ రింగ్ రోడ్డు, రహదారుల అభివృద్ధి, హైదరాబాద్ మెట్రో విస్తరణ, విమానాశ్రయాల అభివృద్ధి, మూసీ పునరుజ్జీవనం, మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం వంటి భారీ ప్రాజెక్టులతో తెలంగాణ మౌలిక వసతులను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.

**పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానం**

తెలంగాణలో పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం అనుకూల విధానాలను అమలు చేస్తోందని వినయ్ ముదిరాజ్ తెలిపారు. పారిశ్రామిక పెట్టుబడులతో పాటు లక్షలాది ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. జీవశాస్త్రాలు, సాంకేతిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు.

**సాంకేతికత, కృత్రిమ మేధ రంగాల్లో దూకుడు**

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి సమాచార సాంకేతిక, కృత్రిమ మేధ, డేటా కేంద్రాలు, ప్రపంచ సామర్థ్య కేంద్రాలకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రపంచ సామర్థ్య కేంద్రాలు, డేటా కేంద్రాలు, కృత్రిమ మేధ రంగాల విస్తరణతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.

**తెలంగాణ సంస్కృతి--పర్యాటకానికి ప్రోత్సాహం**

తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి పరిచయం చేసేలా సమగ్ర పర్యాటక విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలకు గుర్తింపు కల్పించడంతో పాటు రాష్ట్ర గీతంగా "జయ జయహే తెలంగాణ"కు అధికారిక గుర్తింపు ఇవ్వడం గర్వకారణమన్నారు.



**తెలంగాణ రైజింగ్ -- 2047 లక్ష్యం**

తెలంగాణను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వినయ్ ముదిరాజ్ తెలిపారు. దేశంలోనే తొలి నెట్-జీరో స్మార్ట్ సిటీ లక్ష్యంతో భారత్ ఫ్యూచర్ సిటీ, కృత్రిమ మేధ నగరం, డేటా కేంద్రాలు, ప్రాంతీయ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, నైపుణ్య విశ్వవిద్యాలయం, క్రీడా విశ్వవిద్యాలయం వంటి ప్రాజెక్టులు తెలంగాణ భవిష్యత్తుకు కొత్త రూపాన్ని ఇవ్వనున్నాయని అన్నారు. ఇది కేవలం వెయ్యి రోజుల పాలన కాదు. తెలంగాణ భవిష్యత్తుకు వేసిన బలమైన పునాది. ప్రజల కోసం.. ప్రజలతో కలిసి.. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయంతో తెలంగాణను ప్రపంచస్థాయి రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని మేడ్చల్ జిల్లా డీసీసీ కార్యదర్శి కె. వినయ్ ముదిరాజ్ పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా గురుపూజోత్సవం





**35 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 7:

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్యఅతిథి ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ అధ్యాపక వృత్తి సమాజంలో అత్యంత గౌరవప్రదమైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమని అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని సూచించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి పరిధిలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన 35 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా, జ్ఞాపిక, పగిడి, తాంబూలాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, ఎంఈఓ వెంకటయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బసవలింగం, అధ్యాపకులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తెల్లవారుజామున 4 గంటలకు జరిగిన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి సెప్టెంబర్ 7:

ఉదయం బిజెపి నేతల అక్రమ అరెస్టు లపై జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి హక్కులు, గౌరవం, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే తెల్లవారుజామున 4 గంటలకు ఒక పౌరుడిని అరెస్ట్ చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను భయపెట్టడం, వారి గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెంటనే ప్రజలకు వెల్లడించాలని, చట్టబద్ధమైన ప్రక్రియను పారదర్శకంగా పాటించాలని డిమాండ్ చేశారు. అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నిస్తామని, ప్రజల హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా నిలబడతామని గుండె గణేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ గౌడ్ మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఏ. లక్ష్మణ్, నాగేశ్వర్ గౌడ్, మక్తా డివిజన్ అధ్యక్షులు జె. శ్రీను, ఆర్.ఆర్. జిల్లా ఎస్.టి. మోర్చా అధ్యక్షులు జి. విజేందర్, జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షులు ప్రభాకర్, జిల్లా దివ్యాంగుల కన్వీనర్ పి. నాగులు, సీనియర్ నాయకులు పాపయ్య, కె. ప్రసాద్, బాలరాజ్ పాల్గొన్నారు.



# స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కూన శ్రీశైలం గౌడ్



**స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు.. తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**బహిరంగ క్షమాపణ చెప్పాలి.. ఎమ్మెల్సీ పదవి నుంచి**
**బర్తరఫ్ చేయాలని కూన శ్రీశైలం గౌడ్ డిమాండ్**

తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7:

శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభాపతిపై ఒక ఎమ్మెల్సీ ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా అభ్యంతరకరమని శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా శాసనసభాపతి పదవి పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, హుందాతనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉండగా, తాతా మధు చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమని స్పష్టం చేశారు. తాతా మధుపై తక్షణమే తగిన చర్యలు తీసుకుని, ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కూన శ్రీశైలం గౌడ్ డిమాండ్ చేశారు. అలాగే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు తాతా మధు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కోరారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థల ప్రతిష్ఠను కాపాడేందుకు ఇలాంటి వ్యాఖ్యలపై సంబంధిత అధికారులు, శాసనసభ, శాసనమండలి తగిన చర్యలు తీసుకోవాలని శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ నిర్బంధ వైఖరికి నిరసనగా సంగారెడ్డిలో రాస్తారోకో

**ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన**





అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్బంధ వైఖరికి నిరసనగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "సీఎం డౌన్ డౌన్", "ప్రజా వ్యతిరేక ప్రభుత్వం డౌన్ డౌన్", "బీఆర్ఎస్ గొంతు నొక్కడం ఆపాలి" అంటూ నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనను అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో జరిగిన వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకే ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను చూసి సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనానికి గురవుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కును పోలీసులు, అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని అణచివేయాలని ప్రయత్నించడం సరికాదని స్పష్టం చేశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని ఆరోపిస్తూ, ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. పార్లమెంట్‌లో నల్ల టీషర్టులు ధరించి నిరసన వ్యక్తం చేసినప్పుడు తప్పుగా కనిపించని చర్య, తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి నిరసన తెలియజేస్తే ఎందుకు తప్పవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్ష సభ్యులను అడ్డుకోవడం, మహిళా ప్రజాప్రతినిధులతో అనుచితంగా వ్యవహరించడం, పోలీసు బలగాలను ఉపయోగించి నిరసనలను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. "పోలీసులను అడ్డుపెట్టుకుని మా గొంతును నొక్కాలని ప్రయత్నిస్తే సహించేది లేదు. ప్రజల సమస్యలు, కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై మా పోరాటం మరింత ఉధృతం చేస్తాం" అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారాన్ని ఉపయోగించి ప్రతిపక్షాన్ని అణచివేయడం కంటే, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, చింత సాయినాథ్, మందుల వరలక్ష్మి, డాక్టర్ శ్రీహరి, మనోహర్ గౌడ్, నాగరాజు గౌడ్, చక్రపాణి, యువజన నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్, వేణుగోపాలస్వామితో పాటు పెద్ద ఎత్తున యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మజ్లీస్‌తో రేవంత్ సంబంధం



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మరో కీలక మలుపు తిరుగుతోందా? పాతబస్తీ రాజకీయాల నాడిని శాసించే మజ్లిస్ పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అధికార, విపక్షాల్లో చర్చనీయాంశంగా మారాయి. సైదాబాద్ వద్ద నిర్మించిన నూతన స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ వేదిక ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. ఒకే వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఒకరిపై ఒకరు కురిపించుకున్న ప్రశంసలు కేవలం అభివృద్ధి సంకేతాలు మాత్రమే కావని, రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త సమీకరణాల ఆరంభానికి సూచికలని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో తాము బీఆర్ఎస్ కి మద్దతు ఇచ్చిన విషయాన్ని అంగీకరించిన అసదుద్దీన్, తెరవెనుక జరిగిన ఒక కీలక హెచ్చరికను బయటపెట్టారు. "రేవంత్ రెడ్డి దూకుడును అడ్డుకోకపోతే మీరంతా ఇళ్లలోనే కూర్చోవాల్సి వస్తుందని నేను స్వయంగా కేసీఆర్‌కు పదే పదే చెప్పాను" అని వ్యాఖ్యానించడం ద్వారా గత ప్రభుత్వ పతనానికి రేవంత్ దూకుడే కారణమనే అంశాన్ని నొక్కిచెప్పారు. ఇది బీఆర్ఎస్ వైఫల్యాన్ని ఎత్తిచూపడమే కాకుండా, రేవంత్ రెడ్డి నాయకత్వ పటిమకు ఇచ్చిన భారీ సర్టిఫికెట్‌గా నిలిచింది. అసదుద్దీన్ ప్రసంగంలో అత్యంత కీలకమైన రాజకీయ కోణం.. పార్టీని కాదని రేవంత్ రెడ్డి వ్యక్తిత్వాన్ని ఆయన సమర్థించడం. "నేను మద్దతు ఇస్తున్నది రేవంత్ రెడ్డికి మాత్రమే, కాంగ్రెస్ పార్టీకి కాదు" అని కుండబద్దలు కొట్టారు. సాధారణంగా ఎంఐఎం అధికారంలో ఉన్న పార్టీలతో సత్సంబంధాలు నెరపుతుందనే ఒక ముద్ర ఉంది. అయితే ఈసారి అసదుద్దీన్ కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదా హస్తం పార్టీ సిద్ధాంతాలకు కాకుండా, నేరుగా సీఎం రేవంత్ రెడ్డి పాలనా శైలికే తమ బాసట అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ సహా సమగ్ర తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అంతేకాదు, రేవంత్ రెడ్డి మరీ ఎక్కువ మర్యాదస్తుడిగా మారిపోయారని, గతంలో మాదిరి దూకుడును ప్రదర్శిస్తూ ప్రజల్లోకి రావాలని హితవు పలికారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అసదుద్దీన్ ఓవైసీ, అక్బరుద్దీన్ ఓవైసీలపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు అసదుద్దీన్ ఏమాత్రం తీసిపోరని రేవంత్ తేల్చిచెప్పారు. కొందరు కావాలనే అసద్‌పై, ఎంఐఎంపై దేశద్రోహ ముద్ర వేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో అసదుద్దీన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న రేవంత్, ఓల్డ్ సిటీ సమగ్ర పురోగతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. తాను సీఎం అయ్యాక ఓవైసీ సోదరులతో పాతబస్తీ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించానని గుర్తుచేశారు. పాతబస్తీ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీ అసద్ ఇచ్చే ఏ ప్రతిపాదనలనైనా తక్షణమే పరిశీలించి నిధులు విడుదల చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆ వేదికపైనే రేవంత్ ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీని పక్కనపెట్టి కేవలం రేవంత్ రెడ్డికే మద్దతు ప్రకటించడం ద్వారా అసదుద్దీన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఇది ఒకవైపు కాంగ్రెస్‌తో తాము పూర్తిగా కరిగిపోలేదని మజ్లిస్ క్యాడర్‌కు స్పష్టం చేస్తూనే, మరోవైపు ప్రభుత్వ సారథి అయిన రేవంత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందనే సందేశాన్ని ఇచ్చింది. అటు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ రాజకీయంలో పాతబస్తీ మద్దతును సంపూర్ణంగా తన ఖాతాలో వేసుకుంటూ, ప్రభుత్వంలో తన పట్టును, ఇమేజ్‌ను మరింత పటిష్టం చేసుకున్నారు. ఈ క్రమంలో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు గట్టి హెచ్చరిక పంపడమే కాక, హైదరాబాద్ వేదికగా తిరుగులేని రాజకీయ శక్తిగా తాము కొనసాగుతామని రేవంత్-ఓవైసీల ద్వయం ఈ సభ ద్వారా చాటిచెప్పింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇంటి కల నెరవేర్చింది

**సీనియర్ నాయకులు దేశీని కోటి.**



**జమ్మికుంట,** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో నాలుగో వార్డులో లాడే శ్యామ్ రావు, ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఇల్లు కట్టుకోవాలని తనకంటూ సొంత ఇల్లు ఉండాలని శ్యామ్ రావు కు ఆశ ఉండేది కానీ తన ఆర్థిక పరిస్థితుల వల్ల కట్టుకోలేకపోయారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తనకు ఇందిరమ్మ ఇల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు సహకారంతో ఇల్లు మంజూరు కావడం జరిగింది, ఆరు నెలల్లోనే ఇల్లు కట్టుకొని సోమవారం రోజున గృహప్రవేశానికి మమ్మల్ని అందరినీ ఆహ్వానించి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి నా కళ నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబుకు పాదాభివందనాలు అని కంటి తడి పెట్టిన శ్యామ్ రావు దంపతులు, నిరుపేద కుటుంబాలకు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది మాటలు కాదు చేతుల్లో చూయించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు, నాయకత్వంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కానీ డబుల్ బెడ్ రూములు కానీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గాని పట్టణాలలో గ్రామాలలో అభివృద్ధి జరుగుతున్నాయి, అలాంటి గొప్ప నాయకున్ని మనందరం రానున్న రోజుల్లో దీవించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి కోరారు. ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ కుదాడి తిరుపతి, మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న, పట్టణ కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్, నాలుగో వార్డ్ అధ్యక్షులు టెంకురాల కిషోర్, రాజేష్, లడే రామారావు, సాయినాథ్ యూత్ అసోసియేషన్ కందారపు రాజేష్, బలబత్తుల శ్రీకాంత్, గోపి, శ్రీధర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు..

## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం..



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి :**

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను గౌరవంగా సత్కరించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవి. ప్రతిరోజు ప్రతి నిత్యం, ప్రజా సేవ చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శని వారం రోజు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మన మియాపూర్ లో నివసిస్తున్న మన ఉపాధ్యాయులను గౌరవించుకున్నాము ఉపాధ్యాయులు సన్మానం మన గౌరవ కార్యక్రమం గా భావించి ఈ కార్యక్రమం ద్వారా ఉన్నత చదువులు చదివి ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలలో, ప్రైవేట్ పాఠశాలలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారికి ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించాము. భావితరాలకు భాటలు వేసే ఉపాధ్యాయులను గౌరవించు కోవడం మా పూర్వ జన్మ సుకృతం గా భావిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దోనేపూడి రమాదేవి లు పిల్లలకు చక్కటి విద్యా బుద్ధులు నేర్పించి వారి భవిషత్తుకి బాటలు వేస్తూ వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేలా వారు కృషి చేస్తారని తెలిపారు. తల్లి, తండ్రి, తరువాత గురువు స్థానం వుంటుంది అని అన్నారు. ఆతరువాత దైవం అంటే, గురువు స్థానం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు అని చెప్పారు. రాబోయే రోజుల్లో మా ప్రసాద్స్ ఫౌండేషన్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజ అభివృద్ధి వైపు అడుగులు వేస్తాము అని అన్నారు. ఈ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్క గురువుకి నమస్కారాలు, ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల మెరుపు రాస్తారోకో

**సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్నఅప్రజాస్వామిక, నిరంకుశ పోకడలపై, ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక 'కౌరవ సభ'గా మార్చిందని ధ్వజమెత్తుతూ, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను, శాసనమండలి సభ్యులను సభకు రాకుండా పోలీసు బలగాలతో అక్రమంగా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి, సీనియర్ నేత తన్నీరు హరీష్ పై పోలీసులు ప్రదర్శించిన దురుసు ప్రవర్తన, దాష్టీకాన్ని ఖండించారు. కనీసం మహిళా ప్రజాప్రతినిధులు అని కూడా చూడకుండా, మహిళల పట్ల పాటించాల్సిన నైతిక విలువలను పక్కనబెట్టి పోలీసులతో భౌతిక దాడులు చేయించడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటనిబొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తుపాకీలు, లాఠీలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే తెలంగాణ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. అదేవిదంగా బీఆర్ఎస్ అగ్రనేతలు, మహిళా ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులకు తెగబడిన పోలీసులపై తక్షణమే శాఖాపరమైన మరియు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. అసెంబ్లీ వేదికగా జరిగిన ఈ దారుణ ఘటనకుప్రభుత్వ పెద్దలు రాష్ట్ర ప్రజలకు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు

## భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పీఏ కళ్యాణ్ అరెస్ట్

**భద్రాచలం** భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు ఏపీ కళ్యాణ్ ను పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడు ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుంచి దాదాపు రూ.7 కోట్లు వసూలు చేసి మోసం చేసినట్లు పిర్యాదులు రావడంతో కేసు నమోదయింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఆధారాలు సేకరించి కళ్యాణ్ కుమార్ను అరెస్ట్ చేసారు.

## గంజాయికి వ్యతిరేకంగా విద్యార్థుల కదం. మహిళల భద్రతపై చైతన్యం

**రాజవొమ్మంగి :** గంజాయి నిర్మూలనకు యువతను భాగస్వాములను చేస్తూ, మహిళల భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న లక్ష్యంతో రాజవొమ్మంగిలో సోమవారం విద్యార్థుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. రంపచోడవరం డీఎస్పీ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి హైస్కూల్ నుంచి అల్లూరి సీతారామరాజు సెంటర్ వరకు విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లారు. మహిళల భద్రత, గంజాయి నిర్మూలనపై నినాదాలతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. అనంతరం అల్లూరి సీతారామరాజు సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించి మహిళా చట్టాలు, శక్తి యాప్, గంజాయి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మత్తు పదార్థాలకు ఆకర్షితులై విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని, గంజాయి నిర్మూలనలో యువత కూడా బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఐ మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, శక్తి యాప్ వినియోగంపై వివరించడంతో పాటు గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని సూచించారు. మహిళలు, బాలికలు తమకు అందుబాటులో ఉన్న రక్షణ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని, యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223